www.prajasakti.com
ప్రజాశక్తి
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం 18 డిసెంబర్ 2022



నిందితుడు అరెస్టు

50 సవర్ల బంగారం, 2 కిలోల వెండి స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు :పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న పాతనేరస్తుడు పొదిలి పెంచలయ్య అలియాస్ నిరంజన్ (45)ని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.20 లక్షల విలువ చేసే 50 సవర్ల బంగారం, 2 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం స్థానిక ఉమేష్ చంద్రా కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పి సిహెచ్ విజయారావు వివరాలను వెల్లడించారు. నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రతిభను కనపరిచిన నవాబుపేట పోలీసు స్టేషన్ సిఐ టి.వి.సుబ్బారావు, ఎస్ఐ బి.రమేష్‌బాబు, సిబ్బంది తురకా శ్రీనివాసులు, గుంజి వెంకటేశ్వర్లు, ఆర్.వి.రత్తయ్య, ఎస్.సురేంద్రబాబు, ఎస్.గోపాలయ్య, ఇ.మోహన్, కృష్ణ, డి.నాగార్జున, ఎస్ఎం ఫిరోజ్‌ను అభినందించి, రివార్డులు అందజేశారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు

దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా వ్యవసాయ రంగంలో సంక్షేమ సంస్కరణలను అమలు చేస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవి ఎస్ నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వ్యవసాయ, అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాలతో ముఖాముఖి చర్చను రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఏపి రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులు, అధికారులు, ప్రభుత్వానికి మధ్య అవినాభావ సంబంధం నెలకొల్పాలనే లక్ష్యంగా అగ్రి మిషన్ ఆధ్వర్యంలో జిల్లాల్లో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాలు నేటితో పూర్తయ్యాయని, రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ తన పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేరుస్తూ రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటున్నారన్నారు. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల్లో చదువుకున్న యువకులను సహాయకులుగా నియమించి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. తొలుత వ్యవసాయ, ఉద్యానవన, మైక్రో ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్యశాఖ, సామాజిక అటవీ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను క్లుప్తంగా వివరించారు. ముఖా ముఖిలో పాల్గొన్న రైతులు అనేక విషయాలను అగ్రి మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి దృష్టికి తీసుకొచ్చి వినతిపత్రాలు అందజేశారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా మత్స్య పశుసంవర్ధక జెడీలు నాగేశ్వరరావు, మహేశ్వరుడు, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, జెడ్‌పి సిఇఒ చిరంజీవి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు, టుబాకో బోర్డు సభ్యుడు ఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగిరెడ్డి

రైతుల సమస్యలు పరిష్కరించాలి

'మాండూస్' తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. శనివారం నగరంలో జిల్లా రైతాంగ పరిస్థితులను తెలుసుకునే క్రమంలో అధికారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్ నాగిరెడ్డికి రైతు సంఘాల సమాఖ్య నాయకులు కలిసి వాస్తవ పరిస్థితిని వివరించారు. నాయకులు మాట్లాడుతూ కోస్తా జిల్లాల్లో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్న ఈ సమయంలో వర్షాలు పడి వరి ఒదెలు తడిసిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం అమ్ముకోవాలంటే గోతాలు అందుబాటులో లేవని, తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం కొంత ఊరటనిచ్చినా అమలులో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని జిల్లాలలో వరితోపాటుగా మెట్ట పంటలు మినుము, పెసర, శనగ, వేరు శనగ వంటివి, ఉద్యానవన పంటలయిన అరటి, బొప్పాయి, కూరగాయ పంటలే గాకుండా వాణిజ్య పంటలయిన పొగాకు, మిర్చి వంటి పలు పంటలకు నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకో వాలన్నారు. ప్రభుత్వానికి ధాన్యం తోలిన రైతులకు ధాన్యం సొమ్ముతోపాటుగా రవాణా ఛార్జీలు, ఎగుమతి కూలీలు (హమాలీలకు) కలిపి మొత్తంగా ఒకేసారి రైతుల బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేలా తగిన ఏర్పాట్లు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల సమాఖ్య నాయకులు



మాట్లాడుతున్న ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

పెన్షనర్లు ఐక్యత చాటాలి

ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలోని పెన్షనర్లందరూ తమ హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాలని ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక భక్తవత్సలనగర్‌లోని పెన్షనర్ల భవన్‌లో అఖిల భారత దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణం మాట్లాడుతూ దేశంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు ఆమోదం తెలుపుతున్నాయని, మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేయడం లేదన్నారు. రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. జిల్లా ట్రెజరీ అండ్ అకౌంట్స్ అధికారి డి.గంగాద్రి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానన్నారు. జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎస్.ఎం.గౌస్ అధ్యక్షతన సాగిన ఈ సభలో వివరం 70 ఏళ్ళు నిండిన 46 మంది పెన్షనర్లను సన్మానించారు. సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్, అదనపు డిఎం చిత్ర, సర్వ జన ఆసుపత్రి మా పరం టెండెంట్, అదనపు డిఎం డాక్టర్ బి.సిద్ధానాయక్, డివిజనల్ సబ్ ట్రెజరీ అసిస్టెంట్ ట్రెజరీ అధికారినిక అహ్మద్, జిల్లా ట్రెజరీ అధికారి డి.మోషే, ఎస్‌కె అఫ్రోజ్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమం : పిడిఎస్‌యు

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థుల తమ హక్కుల కోసం న్యాయమైన పద్ధతిలో ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్. రాజశేఖర్ అన్నారు. శనివారం పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా "పిడిఎస్‌యూ చరిత్ర" అనే అంశాన్ని బోధించారు. ఈ క్లాస్ కు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రావణ్ అధ్యక్షత వహించాడు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్. రాజశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు యూ. గనిరాజు, రాష్ట్ర కోశాధికారి ఎస్‌కె జాకీర్,జిల్లా అధ్యక్షులు ఎం.సునీల్, నగర్ అధ్యక్షులు ఎస్‌కె . షారుఖ్, నాయకులు వరప్రసాద్ పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి -కందుకూరు :ఇందన పొదుపు వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు శనివారం ర్యాలీ నిర్వ హించారు. విద్యుత్ శాఖ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య ఆధ్వ ర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహి ంచి నినాదాలు చేశారు.

ముఠా కార్మికుల

డిమాండ్లను పరిష్కరించాలి

ప్రజాశక్తి -నెల్లూరు

నగరంలోని పప్పుల వీధి లోడింగ్, అన్ లోడింగ్ ముఠా కార్మికుల న్యాయమైన కోర్కెలను యాజ మాన్యం వెంటనే స్పందించి పరిష్కరిం చాలని సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రామరాజు డిమాండ్ చేశారు. శనివారం తమ సమస్యలపై యాజమాన్యం స్పందించి సత్వరమే పరిష్కరిం చాలని కోరుతూ కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు, యాజ మాన్యాలకు మధ్య కూలిరేట్ల ఒప్పందం కాల పరిమితి పూర్తయినా యాజ మాన్యం స్పందించడం లేదన్నారు. పలు దఫాలుగా కార్మిక సంఘాలు యాజమాన్యంతో చర్చలు జరిపినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాల యాపన చేస్తున్నా రన్నారు. కాల పరిమితి పూర్త యిన వెంటనే అగ్రిమెంటు కూలి రేట్లు పెంచాల్సి ఉందన్నారు. కూలి రేట్లు పెంచే విషయమై జరిగిన చర్చలలో యాజ మాన్యం మొండివైఖరి అవలం భిస్తుం డటంతో జాప్యం జరుగు తుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని నేపథ్యంలో ఈనెల 19వ తేదీ సోమవారం నుండి సిఐటియు, ఎఐటియుసి అనుబంధ సంస్థల కార్మికులు సమ్మెకు సమయాత్తం అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా యాజ మాన్యాలు స్పందించి వారి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. కార్యరకమంలో సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు, మూలం ప్రసాద్, పి సుధాకర్, బి రాంబాబు, సిహెచ్ దామోదర్ రెడ్డి, ఎస్ అంకయ్య, సుబ్బారెడ్డి, రమేష్, రత్తయ్య, ఎఐటియుసి నాయకులు రమణయ్య, చెన్నయ్య, సురేష్ పాల్గొన్నారు.

కార్మికుల నిరసన ప్రదర్శన దృశ్యం

నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్‌ఒలు

విఆర్‌ఒల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :గ్రామ రెవెన్యూ అధికారుల న్యాయమైన సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపుమేరకు నగరంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ వైసిపి నాయకులు ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల మేరకు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలన్నారు. అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు పి.అశోక్ కుమార్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు యమ్.నాగేశ్వర రావు ,జిల్లా ఉపాధ్యక్షులు జగదేశ్ ,విష్ణు ,అశోక్ , చలపతి, కష్ణా రావు , సుధాకర్, పెంచలరావు, గంగాధర్,గుర్రం వెంకటేశ్వర్లు, చిరంజీవి ,ప్రసాద్ ఉన్నారు.

వలంటీర్ వ్యవస్థపై విషప్రచారం

ప్రజాశక్తి-కొడవలూరు

వలంటీర్ వ్యవస్థపై పచ్చ పత్రికల్లో చంద్రబాబు విష ప్రచారం చేయి స్తున్నారని ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మండి పడ్డారు. మండలంలోని నార్తురాజుపాలెంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీర్ వ్యవస్థను చూస్తే చంద్రబాబుకు వణుకు పట్టుకుందని, అందువల్లే పచ్చ పత్రికల్లో దిగజారుడు రాతలు రాయిస్తున్నారని చెప్పారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాద యాత్ర చేసినప్పుడే తాను అధికారంలోకి వస్తే 50 కుటుంబాలకు ఒక వలంటీర్ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారని గుర్తు చేశారు. ఆ విధంగానే మాట తప్పకుండా అధికారంలోకి వచ్చాక వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు.వలంటీర్లు ప్రతి రోజూ 50 కుటుంబాలను పలుకరించడం, వారికి ప్రభుత్వ పథకాల ఒదించడం, వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడం చేస్తున్నారని తెలిపారు. కరోనా గడ్డు కాలంలోనైతే ప్రాణాలకు తెగించి ప్రజల్లో ఉండి వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచారన్నారు. వీరి పని తీరును చూసి బాబుకు భయం పట్టుకుందన్నారు. ఆ భయంతోనే రామోజీ, రాధాకష్ణలతో పచ్చ పత్రికల్లో దిగజారుడు రాతలు రాయిస్తున్నారని విమర్శించారు. డీసీఎంఎస్ చైర్మన్ వీరి చల పతిరావు, ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్ బొచ్చు సుప్రజ, మండల అధ్యక్షుడు గంధం వెంకట శేషయ్య, కొండ శ్రీనివాసులురెడ్డి, కాకి శ్రీని వాసులు, పెద్ద రెడ్డి మధుసూదన్ రెడ్డి, నీలకంఠం శ్రీధర్ రెడ్డి, ఇసనక సునీల్ రెడ్డి, తహశీల్దార్ రమాదేవి, ఎపిఎం రుక్మిణీ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్ కెవిఎల్ హరినాథ్

ట్రిబ్యునల్ కేసులు త్వరితగతిన పరిష్కారం

ప్రజాశక్తి -కందుకూరు

ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ చైర్మన్ కే వి ఎల్ హరినాథ్ చెప్పారు. శనివారం కందుకూరు వచ్చిన ఆయనను విలేకరులు కలవగా మాట్లాడుతూ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ లో 6 వేల కేసులు ఉండగా వెయ్యి కేసులను ఇటీవల పరిష్కరించడం జరిగిందని ఆయన చెప్పారు. జనవరిలో మరో 400 కేసులు పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన 100 ఎకరాలు భూమి ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి ప్రాంతంలో అన్యాక్రాంతం అయ్యాయి. వాటిని పరిరక్షించటం జరిగిందని చెప్పారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి -కందుకూరు

తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ తమ్ముడు స్వర్ణ సురేంద్ర, మంజు వివాహం పట్టణంలోని మార్కెం డేయ స్వామి ఆలయంలో శనివారం జరిగింది. ఈ వివాహానికి వధూవరులను ఆశీర్వదిం చినవారిలో కందు కూరు పట్టణం టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండలం టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, కందుకూరు పట్టణం తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కాకుమాని మాల్యాద్రి, కల్లూరి కష్ణ మోహన్ తదితరులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

అరాచక పాలనకు చరమగీతం : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు :మాచర్లలో టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలపై వైసిపి రౌడీలు దాడి చేసి గాయపరచడం దారుణమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఓ ప్రకటనలో డిమాండ్ పేర్కొన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించేందుకు టిడిపి నేతలు వెళ్తుంటే వారిని అడ్డుకొని వైసిపి నేతలు దాడికి తెగబ డటం దారుణ మన్నారు. ఎస్‌పి వ్యాఖ్యలు చూస్తుంటే పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నట్లు అర్థమవుతుందన్నారు. ఇలాంటి ఘటనలకు వైసిపి నేతలు మూల్యం చెల్లించకోక తప్ప దన్నారు. మాచర్ల ఘటనలో దాడికి పాల్పడ్డ వైసిపి నేత తురకా కిషోర్, ఇతర నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఇంటూరి నాగేశ్వరరావు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్‌లో ఉన్న ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఓవెల్ పాఠశాల చైర్మన్ ఆర్.వేణు, సిఇఒ ప్రమీల పాల్గొన్నారు. ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో నర్సరీ, ఎల్‌కెజి, యూకేజీ ఒకటి,రెండు, ఆరు,ఏడు ఎనిమిది తర గతుల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు దాదాపుగా 250 ప్రాజెక్టులను ప్రదర్శించారు. హోమ్ మోడ్ బ్లూటూత్ ఆటోమేషన్, వైఫై, బ్లడ్ టెస్ట్,ఎర్త్ క్వాక్ డిటెక్టర్, సఫెలీ మేసుర్స్ మరియు లాండ్ ఇన్ వాటర్, సీజన్స్, వాల్కింగ్ వాటర్,రెయిన్ వాటర్, హార్వెస్టింగ్,వాయికనోరుప్షన్ వంటి వర్కింగ్ వంటి ప్రాజెక్టులను ప్రదర్శించారు. చైర్మన్ వేణు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం అనేది మనకు తెలిసిన విషయాలను ఒక పద్ధతి ప్రకారం వివరించే శాస్త్రమని తెలిపారు. ఓవెల్ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ యు. రమణయ్య, సుబ్బారావు, రమాదేవి, సైన్స్ కన్వీనర్ జానకిరామ్, ఏ.జీ.యమ్ సునీల్ పాల్గొన్నారు. ప్రాజెక్టులను ప్రదర్శనలకు ఉంచిన విద్యార్థులను అభినందించారు.

దగా కోరు ప్రభుత్వంలో దారుణాలు : టిడిపి

ప్రజాశక్తి -కందుకూరు

వైసిపి ప్రభుత్వం దగాకోరు ప్రభుత్వమని ,, దీంతో రాష్ట్రంలో దారుణాలు జరుగుతున్నాయని టిడిపి నాయకలు విమర్శించారు. గుడ్లూరు మండలం, గుండ్లపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. మాచర్లలో వైసిపి గుండాల అరాచకం చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పాలనకు చరమగీతం పాడటం ఖాయమన్నారు. బబ్బూరి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఉమ్మనేని సుబ్బారావు, యూనిట్ ఇంచార్జ్ గుత్తా మాలకొండయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ, పువ్వాడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం కందుకూరు పట్టణంలోని 4 వ వార్డు ఆర్టీసీ బస్టాండ్, కోవూరు రోడ్డు ప్రాంతాల్లో శనివారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం ఏ విధంగా నాశనం అయ్యిందో ప్రజలు గమనించాలన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను మోసం చేశాడని విమర్శించారు. వార్డు అధ్యక్షుడు కొల్లి బసవయ్య, నందనవనం సుబ్బారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకష్ణ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు పాల్గొన్నారు.



కందుకూరులో...

వైసిపిలో చేరిన మాజీ జెడ్‌పిటిసి 'రాచాల'

ప్రజాశక్తి -వెంకటాచలం

నెల్లూరు రూరల్ మాజీ జెడ్‌పిటిసి, బిసి నాయకుడు రాచాల రవికుమార్ యాదవ్ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైసిపిలో చేరారు. రాచాల ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో ఆనం కుటుంబానికి సన్నిహితుడిగా ఉండే వారు. రాష్ట్ర విభజన అనంతరం ఆనం కుటుంబంతో పాటుగా ఆయన టిడిపిలో చేరారు. నెల్లూరు రూరల్ అసెంబ్లీ సీట్ తనకు ఇస్తారని ఆశించి భంగపడ్డారు. గత కొంత కాలం మౌనంగా ఉన్నారు. అయితే ఆయన అనుచరుల కోరిక మేరకు ఆయన టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వేలాది మందితో భారీ ర్యాలీగా వెళ్లి చేముడుగుంట వద్ద ఉన్న శ్రిడ్స్ ఫంక్షన్ హాలులో మంత్రి కాకాణి సమక్షంలో వైసిపిలోచేరారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మాజీ నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి , గూడూరు మాజీ మున్సిపల్ చైర్మన్, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు కోడూరు కల్పలత,జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, స్థానిక వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచీ రమేష్, సురేష్ ఉన్నారు.

నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి -కందుకూరు :తుఫాన్ కారణంగా నష్టపోయిన పొగాకు రైతులను ఆదుకోవాల్సిన అసరముందని పొగాకు బోర్డు మాజీ చైర్మన్ యడ్లపాటి రఘునాథ బాబు తెలిపారు. శనివారం స్థానిక ఆదిత్య రెస్టారెంట్లో జరిగిన విలేకరుల సమా వేశంలో రఘునాథ్ బాబు మాట్లాడారు. రోజుల తరబడి వర్షాలు కురవడంతో పొగ తోటలు దెబ్బతిన్నా యన్నారు. సాగుచేసిన 90 శాతం తోటలు దెబ్బతిన్నాయన్నారు. వీటిలో వివిధ రకాలుగా నష్టాలు కలిగాయన్నారు. రైతులకు ఈ కష్టకాలంలో చేయూతనిస్తే ఉపయోగం ఉంటుందన్నారు. తాను నష్టపోయిన ప్రాంతాలలో తిరిగి చూసిన విషయాలను పొగాకు బోర్డు తో పాటు కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని చెప్పారు. లక్ష రూపాయలు అదనపు రుణం యుద్ధ ప్రాతిపదికన ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈసారి సాగు చేసిన పొగాకు అంతా బ్రహ్మాండంగా ఉన్న టైంలో ఈ విపత్తు వచ్చి రైతులను అల్ల కొల్లాలని చేశాయని చెప్పారు. గ్రోయర్స్ వెల్ఫేర్ పండు నుండి వెంటనే రూ. 10వేలు ప్రతి రైతుకు ఇవ్వడానికి ఈ డి శ్రీధర్ బాబు అంగీకరించినట్లు తెలిపారు. సమావేశంలో బోర్డు మాజీ వైస్ చైర్మన్ జి శివారెడ్డి, రైతు నాయకులు తాటికొండ రమణయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రఘునాధబాబు

కొనసాగిన 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పచ్చ బ్యాచ్ విషం చిమ్ముతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని వరిగొండ గ్రామంలో మూడోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. మంత్రి గోవర్ధన్ రెడ్డి మాజీ సిఎం చంద్రబాబు నాయుడుపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార వికేంద్రీ కరణకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ప్రక్రియను రాష్ట్ర ప్రజలు ఆమోది స్తుండగా చంద్ర బాబుతో పాటు ఆయనకు తొత్తులుగా వ్యవ హారిస్తున్న వారు అడు కునేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. గడప గడప కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి గోవర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, విష్ణుమోహన్‌రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నెల్లిపూడి సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన బి నాగరాజు అండర్ 17 విభాగంలో యోగ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఒంగోలు మినీ స్టేడియంలో స్కూల్ గేమ్స్ అండర్14, అండర్17 బాల, బాలికల యోగ సెలక్షన్స్ జరిగాయి. దీనిలో కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి నాగరాజు అనే విద్యార్థి అండర్ 17 విభాగంలో జిల్లా స్థాయిలో ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన నాగరాజు తూర్పుగోదావరి జిల్లా రాయవరం ఎస్ఆర్ఆర్ జడ్పీహెచ్ స్కూల్లో జరిగే పోటీలలో పాల్గొంటాడు. ఎంపికైన నాగరాజును పాఠశాల పిడి శ్రీనివాసరావు, ఇన్చార్జి హెచ్ఎం మహల్యరావు, పిడి రత్నాకర్, శిక్షణ ఇచ్చిన పిఈటి రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.



పోరాటాలకు పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : సింహపురి వేదికగా ఎస్‌డబ్ల్యుఎఫ్ పోరాటాలకు పిలుపునిచ్చింది. ఈనెల 15,16 తేదీల్లో ఆ సంఘం రాష్ట్ర మహాసభలు ఇక్కడ జరిగాయి. ఈ సందర్భంగా ఆర్‌టిసి పరిరక్షణకు ఉద్యమాలు ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో క్రమంలో లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఆర్‌టిసిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ఖాళీలలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ ఈ నెల 23వ తేదీన ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నారు. అదేవిధంగా 'మాండూస్' రైతులకు నష్టం చేకూర్చింది. జిల్లాలో కొద్దిమేర పంట పొలాలు దెబ్బతిన్నాయి. కందుకూరు డివిజన్‌లో పొగాకు, శనగ పంటలు దెబ్బతిన్నాయి. నష్టం అంచనా వేసి పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇటీవల కాలంలో నగరంలో స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో విభాగం అధికారులు వరుస దాడులు నిర్వహించి గంజాయి విక్రయించే ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

వీక్షణం

పట్టణంలో సిఐటియు జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిసాయి. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులు హాజరై ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, వాటిని అడ్డుకొనే దిశగా నూతన కార్యవర్గం పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. నగరంలోని 4వ మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టులో జరిగిన ఫైళ్ల దొంగతనం వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతూ సిబిఐ విచారణకు అనుమతులు ఇస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాకు చేరుకున్న సిబిఐ అధికారులు ఆ కేసు వివరాలను సేకరిస్తున్నారు.

తాత్కాలిక కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి: భవన నిర్మాణ కార్మికుల తాత్కాలిక కమిటీని జిల్లా భవన నిర్మాణ కార్మిక కార్యదర్శి అల్లాడి గోపాల్ అధ్యక్షతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శనివారం పట్టణంలోని షాది మంజిల్లో కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలను సాధించుకునేందుకు రక్షించుకునేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉండాలన్నారు. అనంతరం 18 మందిని తాత్కాలిక కార్మికులతో తాత్కాలిక నూతన కమిటీని ఫిబ్రవరి 5వ తేదీ వరకు కొనసాగించేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా మెనాగ. సుబ్బయ్య, అధ్యక్ష కార్యదర్శులు షేక్ హుస్సేన్ వలి, బొజ్జ శ్రీనివాసులు, సహాయక కార్యదర్శి ఉపాధ్యక్షులు కోశాధికారిగా బాజీ మేస్త్రి, భీమయ్య, షేక్ సందాని ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

కావలి: స్థానిక పెన్షనర్ల భవనంలో "ఆలిండియా పెన్షనర్ల దినోత్సవాన్ని" శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆర్.డి.ఒ.వి.కె. శీనా నాయక్, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి జగజ్జీవన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. 75సంవత్సరాల పై బడిన పెన్షనర్లకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 150మంది పెన్షనర్లు పాల్గొని కార్యక్రమాన్నిజయప్రదం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ఇన్‌ఛార్జ్ కార్యదర్శి జలజాక్షయ్య, కోశాధికారి యేషూరువెంకయ్య, పెన్షనర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పురపాలక పరిధిలోని శ్రీ షిర్డీ సాయిరాం కాలేజ్ లో శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు పెన్షనర్ల అధ్యక్షుడు వై రమణయ్య గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల గురించి మాట్లాడారు. పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె సుధాకర్ రావు మాట్లాడారు. కార్య క్రమంలో ఎస్ఆర్‌జెడి కళాశాల కరస్పాండెంట్ కే. వెంకట సుబ్బయ్య, ఉషారాణి లక్కు కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో సన్మానిస్తున్న పెన్షనర్లు

'నోయెల్' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి: స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో అకర్మన్ టెక్నాలజీస్ సిఇఒ కట్టా.నోయల్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా మాట్లాడుతూ నోయల్ రాజ్ అమెరికాలో ఉండి కూడ ఇక్కడ పేదవారి పట్ల దయా హదయంతో తన పుట్టిన రోజు వేడుకలు వారి మధ్య జరిపించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.ఇదే విధంగా మరెన్నో పుట్టిన రోజు వేడకలు జరుపు కోవాలని కోరారు.కార్య క్రమంలో హ్యాంసేవాసంస్థ అధ్యక్షులు ఫనీబాషా, గుడ్ మెన్స్ సంస్థ అధ్య క్షులు బ్రహ్మయ్య,షేక్.చాన్‌బాషా, ఆవులమందశ్రీనివాసులు, కోటా .రాజశేఖర్‌రెడ్డి, కత్తి.సందీప్, కుమార్, పి.మురళీకష్ణ, వెంకటేశ్వర్లు, నికిత్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మన చెత్త మన బాధ్యత అనే శ్లోగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ ర్యాలీ ముఖోద్దేశమని మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు తెలిపారు. శనివారం క్లాప్ క్లీన్ ఎపి ర్యాలీని మున్సిపల్ కార్యాలయం నుంచి బిఎస్ ఆర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు పురపాలక సంఘంలో పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయమని ఆదేశాలు ఇచ్చి ఉన్నారన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి నుంచి అన్ని దుకాణాల్లో వాడే ప్రజలపై భారీ ఎత్తున జరిమానాలు విధిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహబూబ్ బాషా, మొలబంటి రాజశేఖర్, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్, ఎస్ఐ శివ శంకర్‌రావు, మున్సిపల్ ఎఇ ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్నమున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్

వైసిపి గెలుపునకు కృషి

సీతారామపురం: రాబోయే 2024 ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీ గెలుపు కోసం శాయ శక్తుల కషి చేద్దామని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పరిశీలకుడు కొడవలూరి ధనుంజయ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన భైరవ కోనలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలువురు వైసిపి నాయకులతో ఆయన విడి విడిగా సమావేశాలు నిర్వహించారు. సీతారామపురంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, సీతారామపురం బిట్ -1 ఎంపిటిసి పి.సి.అల్లూరు రాజు నివాసంలో అసంతప్తి నేతలతో సమావేశం అయ్యారు..కార్యక్రమంలో చెరుకుపల్లి రమణారెడ్డి పి.సి.అల్లూరు రాజు, చప్పిడి తిరుపతిరెడ్డి, రామచంద్ర రెడ్డి, దుర్గయ్య యాదవ్, అబ్రహం, చింతం రెడ్డి సుబ్బారెడ్డి, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం: వైసిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేద్దామని ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు ధనుంజయ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని మండల కన్వీనర్ చిమ్మిరి రాజేంద్రప్రసాద్ నివాసంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పార్టీలోనే అంతర్గత విభేదాలు సమస్యలు ఏవి ఉన్నా తన దష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తాందుకు కషి చేస్తానని అన్నారు. రాబోయే 15 రోజులలో ప్రతి గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న సచివాలయానికి సంబంధించి ముగ్గురు కన్వీనర్లను ఏర్పాటు చేయాల న్నారు. సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సత్తువల్ సర్పంచి సిహెచ్ మాల్యాద్రి, ఎంపీటీసీ రమణయ్య, సెట్టిపాలెం సర్పంచ్ డి రాజా, కోనేటి అంకబాబు, బి చంద్ర శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు మాధవ, ఎంపీటీసీ మల్లికార్జున్‌రెడ్డి, కలిగిరి వైసిపి మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొడవలూరు ధనుంజయరెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి: వైసిపికి కార్యకర్తలే ముఖ్యమని పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక బిట్ 3 ఎంపీటీసీ పెద్ద మస్తానీ భర్త ఎజ్దానీని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకులు ఐక్యమత్యంతో కలిసి పని ముఖ్యమంత్రి ఆశించినట్టు తిరుగులేని అత్యధిక మెజార్టీని ఆయన కానుక గా ఇవ్వాలన్నారు.ఆయన వెంట మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్, వైసిపి నాయకులు షేక్ సుభాని, షేక్ సర్దార్, షేక్ ఎజ్దానీ, సుందర్ బాబు, రమణలున్నారు.

బ్యాంకులకు కోట్ల రూపాయలు ఎగవేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి: సామాన్యులకు రుణ సౌకర్యం కల్పించాలంటే బ్యాంక్ అధికారులు సవా లక్ష రూల్స్ పెట్టి, ఒక నెల కట్టకపోయినా అధిక వడ్డీలను పెట్టి వేధించే బ్యాంక్ అధికారులు వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకుని ఎగవేసిపోయె వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని దళిత సంఘర్షణ సమితి జిల్లా అద్యక్షుడు ఎస్ మల్లి విమర్శించారు. శనివారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్"లో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బోగోలు మండలం సిఆర్ పాళెం దగ్గర, ఒక కంపెనీ భూములు చూపించి సముద్రంలో బ్రిడ్జి కడతామని బ్యాంక్‌లలో 10 వేల కోట్ల రూపాయలు రుణాలుఎగ్గొట్టినా బ్యాంకు అధికారులు స్పందించలేదన్నారు. జువ్వలదిన్నె దగ్గర బ్లూగోల్డ్, కంపెనీ కోట్లరూపాయలు రుణాలు ఎగగొట్టినా ఇంత వరకు బ్యాంకు అధికారులు స్పందించలేదన్నారు. కర్నూలులో రెండు రోజుల క్రితం భూమ అఖిలప్రయ ఇంటి వద్ద బ్యాంకు అదికారులు నానా హంగామా చేసి డబ్బులు కట్టాలని ఒత్తిడి తెచ్చినట్లే అందరి వద్ద అలానే వసూలు చేయాలన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సూళ్లూరుపేట వద్ద ఉన్న ఎంఎల్‌సి పదవి ఉన్న ఓ నాయకుడు రూ.800 కోట్లు ఎగవేసి ఆర్థికమంత్రికి శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి ఆ ఫొటోను ఆర్‌బిఐ గవర్నర్ కు పంపి రాజకీయం చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజనులకు లోన్లు ఇవ్వకుండా పేదలను అణిచివేసే బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, శ్రీను, వాసు, విజయరత్నం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దళిత నాయకులు

నిరసన తెలపడం నేరమా?

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అది నేరమా? అని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ రౌడీ మూకలు పోలీసుల సహకారంతో మరోసారి టిడిపి శ్రేణులపై దాడికి పాల్పడటం దారుణమన్నారు. రాష్ట్రంలో వైసీపీ రౌడీయిజం పేట్రేగిపోతుందన్నారు. మాచర్లలో నియోజకవర్గంలో పిన్నెల్లి రామకష్ణారెడ్డి గూండాగురి పరాకాష్టకు చేరిందన్నారు. "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి వారిపై వైసీపీ రౌడీలు దాడులకు పాల్పడటం రాష్ట్రంలో అరాచక పాలనకి నిదర్శనం అన్నారు. దాడి చేసిన వైసీపీ గూండాలను వదిలేసిన పోలీసులు టిడిపి కార్యకర్తల పై లాఠీ ఛార్జ్ చేయడం, మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిని అదుపు లోకి తీసుకోవడం వైసీపీకి కొమ్ము కాయడం కాదు డమేనని తెలిపారు. టిడిపి వర్గీయుల కార్లు తగలబెట్టి, దాడులకు పాల్పడిన వైసీపీ గూండాలను తక్షణమే అరెస్టు చేయా లన్నారు. టీడీపీ ఇన్ ఛార్జ్ బ్రహ్మారెడ్డిని అ రెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే బ్రహ్మారెడ్డిని విడుదల చేయాలన్నారు. పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి దగ్గ రుండి టీడీపీ కార్యాలయం పై దాడి చేశారని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దుర్మార్గమని తెలిపారు. టీడీపీ సానుభూతి పరుల షాపులను కూడా తగల బెట్టా రన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు వెళ్తున్న బ్రహ్మారెడ్డికి వైసీపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తో దన్నారు. మాచర్లను గూండాగిరితో మూడు స్తంభాలాట చేతిలో పెట్టుకు న్నారన్నారు. ప్రజల నుండి తిరుగుబాటు మొదల వడంతో విధ్వంసాలు చేస్తున్నా రన్నారు. బ్రహ్మారెడ్డికి చిన్నపాటి అపాయం కలిగించినా చూస్తూ ఊరు కోమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇక రోజులు లెక్కపెట్టుకోవలసిందేనని హెచ్చరించారు.

మాట్లాడుతున్న గుంటుపల్లి శ్రీదేవి

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

పట్టణంలో కార్మికుల కోసం పోరాడుతున్న కార్మిక సంఘం నాయకులు పై దౌర్జన్యానికి పాల్పడుతున్న నాల్గవ డివిజన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర రావుపై వెంటనే చర్యలు తీసుకోవాలని శని వారం సిఐటియు ర్యాలీ నిర్వహించారు. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి ఆర్‌డిఒ ఆఫీసు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ. వి.కె. శీనా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ రెహనాబేగం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.మాల్యాద్రి మాట్లాడారు. శుక్రవారం కమిషనర్ ఏర్పాటు చేసిన మీటింగ్ అనంతరం నాగేశ్వరరావుపై సిఐటియు నాయకుడు పసుపులేటి పెంచలయ్యపై దురుసుగా ప్రవర్తించడం,పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం,ఇది చాలా దుర్మార్గం! అని శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరిం చారు. ఇలాంటి అధికారులు ప్రజా పాలన ఎలా చేస్తారని ప్రజా కార్మిక నాయ కులపై ఇలా దురుసుగా మున్సిపల్ కమి షనర్ ముందే ఇలా ప్రవర్తించడం ఇదిప్రజా స్వామ్యమా? అని ప్రశ్నించారు. ఓ అధికారి ముందు తన కింది స్థాయి శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుంటే ఎలాంటి చర్యలుతీసుకోకుండా మిన్నకుండి పోవడంచూస్తుంటే అది కారులుగా కనపడటం లేదని కొంత మంది అధికారులు రౌడీలాగా వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నిం చారు. దురుసుగా ప్రవర్తిస్తూ కార్మికులను వేధిం పులకు గురి చేస్తున్న ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో సిఐటియు నాయకులు పి.పెంచలయ్య, పట్టణ కార్యదర్శి యర్రం శెట్టి కృష్ణమోహన్, పెంచల నరసింహం, కె.చెన్నయ్య, యూనియన్ నాయకులు షేక్. షాన్వాజ్, తురక శీనయ్య, ఎస్. ఆనంద్ రావు, బిరదల మహేష్, కావలి యేసు, మహిళ నాయకులు పరుసు చిన్నమ్మ, లేటు రాజ్యలక్ష్మి, జ్యోతి, కార్మి కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

విద్యార్థులకు కథల పోటీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు కథలు పోటీలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె.దొరసామిరెడ్డిల ఆధ్వర్యంలో 8',9,10 తరగతిలో విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మొదటి ద్వితీయ, తృతీయ స్థానాలకు బహుమతులను అందజేశారు. మొదటి స్థానం సాధించిన వర్షిని ద్వితీయ స్థానం కె.మోహన్ నరేంద్ర తతీయ స్థానం సోమల సంజీవని సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉండే సజనాత్మకతను వెలికి తీసేం దుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 33 మంది విద్యార్థులు కథలు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ అత్యవసర స్థితిలో, ప్రాణాపాయ స్థితిలో ఉండే వారిని కాపాడే వైద్యశాలకు తరలిస్తున్న 108 సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజా మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ 108 సిబ్బంది ఏ క్షణం లోనైనా సమ్మెలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో నరేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగరాజు, ట్రెజరర్ కృష్ణ, రబ్బాని ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

బాలికల విద్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, స్టోర్ రూమును, తరగతి గదులను పరిశీలించారు. అనంత రం విద్యార్థినులతో కలసి భోజ నం తిని సంతప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు విద్యార్థులు అడిగిన వెంటనే ఇన్వర్టర్‌ను బహూకరించిన ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

ఘనంగా గంధమహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్ పేట: మండలంలోని గండువారి పల్లిలో వెలసి ఉన్న ఆస్థాన ఎ ఖాదిరి మహబూబ్ సుబహాని స్వాముల వారి 12వ గంధ మహోత్సవం శుక్ర వారం రాత్రి ఘనంగా నిర్వహి ంచారు. గంధ మహో త్సవం సందర్భంగా ఆస్థాన నిర్వహకులు సయ్యద్ మహ బూబ్ అలీ బాషా ఖాదరి, అతని కుమారుడు నాయబ్ రసూల్ ఖాదిరీ ఆధ్వర్యంలో గురువు సయ్యద్ మహమ్మద్ సలావుద్దీన్ షా ఖాదిరి ఆశీస్సులతో గంధకల శమును ట్రాక్టర్ పై పకీరుల వాయిద్యాలు మేళ తాళాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి దర్గా వద్దకు చేర్చారు.

భూ వివాదాలను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-ఉదయగిరి: కొన్ని కారణాలు వివాద స్పందనలో ఉన్న భూ సమస్యలను పరిష్కారం కు ప్రత్యేక దష్టి సారిస్తున్నామని ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణ కుమారి పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించామన్నారు. ఈనెల 25 లోపు ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను తుది పరిశీలన చేయాలని సూచించారు. . కార్యక్రమంలో తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ఫజిహా, విఆర్‌ఒలు, సర్వేయర్ రవికుమార్, సిబ్బంది. పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కావలి: స్థానిక డాక్టర్ కిషోర్స్ రత్నం స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులు పలు నమూనాలు ప్రదర్శించారు. ప్రిన్సిపల్ ఎ.సాంబశివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకత ఇలాంటి ప్రదర్శనలతో వెలుగులోకి వస్తుందని తెలిపారు. ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు చక్కని ప్రతిభ చూపారని తెలిపారు. తమ స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ కృష్ణ కిషోర్, శ్రీమతి వాసంతి కిషోర్‌ల మార్గదర్శత్వంలో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రతిభ చూపేలా రూపొందించిన అకడమిక్ కేలండర్ ఆధారంగా చేస్తున్న విద్యా బోధనలో భాగంగా ప్రతిఏటా వివిధ రకాల పోటీలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.కావలి జెవివి పట్టణ శాఖబాధ్యులు తోట వెంకటేశ్వర్లు, హరనాధ్(అధ్యక్ష కార్యదర్శులు), డాక్టర్ రవికుమార్,సి.శారదలు కోరారు.

అభివృద్ధిని ఓర్వలేకనే ఆరోపణలు

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని కృష్ణారెడ్డిపాలెం గ్రామ అభివృద్ధిని ఓర్వలేకనే కొంతమంది తమపై నిందారోపణలు మోపడం సరికాదని సర్పంచ్ నలతాటి మహాలక్ష్మమ్మ అన్నారు. ఈ మేరకు శనివారం వైసిపి నేతలతో కలిసి ఆమె తహశీల్దార్ సురేష్ ను కలిసి శ్మశాన స్థలాన్ని ఆక్రమిస్తున్నామని నిందలు వేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తాను జెడ్‌పిటిసి సభ్యులు పావూరు మాల్యాద్రి రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి సహాయ సహకారముతో నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నిందలు మోపాలని చూస్తే చట్టపరంగా ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుల్లి వెంకట సత్యం, హజరత్ రెడ్డి రెడ్డి, యారదగి కాలినివాసులు పాల్గొన్నారు.

ఉపాధిపనులపై సోషల్ ఆడిట్

ప్రజాశక్తి-వరికుంటపాడు: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ ఎస్‌ఆర్‌పి ఈ కాంతయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎంతవరకు పని జరిగింది వాటి రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రతి ఒక్కరూ సోషల్ ఆడిట్ యాజమాన్యానికి సహకరించి పని ప్రదేశాలను డీలర్ పింట చూపించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ సభ పెట్టి సమస్యను పరిష్కరించు కోవాలని తెలిపారు.కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాస రావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలు, సోషల్ ఆడిట్, డిఆర్‌పిలు పాల్గొన్నారు.

మల్లెంకొండలో పూజలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని చుంచులూరులో నూతనంగా నిర్మించబడ్డ అంకమ్మ మల్లెం కొండేశ్వర దేవాలయంలో అంకురార్పణ కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా గణపతి పూజ, గంగా నయనం, కలశస్థాపన మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నేడు పలు రకాల హోమాలు,గ్రామోత్సవం తదితర కార్యక్ర మాలు ఉంటాయి. మూడు రోజులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

విరువూరులో పారిశుధ్యపనులు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలం విరువూరు పంచాయతీలో ఇటీవల కురిసిన వర్షాలకు రాత్రుల పూట రోడ్లపై దోమలతో నానా ఇబ్బందులు పడు తున్నారు. సర్పంచ్ పాలకొల్లు ఉమామహేశ్వరి రెడ్డి పారిశుధ్య కార్మికుల చేత శనివారం పంచా యతీలో బ్లీచింగ్ చల్లించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవాలి, తడి,పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులు ఇంటి దగ్గరకు వచ్చినప్పుడు అంద జేయాలని తెలిపారు.

మూఢనమ్మకాలతో హత్య చేయడం దారుణం

ప్రజాశక్తి-కావలి: కర్నూలు జిల్లా ఓరవ్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన తోడికోడళు రామేశ్వరమ్మ, రేణుకలు భర్తలుచిన్నరామ గోవిందు, పెద్ద రామ గోవిందులకు పిల్లలు పుట్టకుండా'మందు' పెట్టారనే మూఢనమ్మకం తో భార్యలను తండ్రితో కలసి పొలాల్లోకి. తీసుకెళ్లి గొంతుకోసి చంపినందుకు మామ , భర్తలను కఠినంగా శిక్షించాలని జెవివి నాయ కులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పసరుపోస్తే మగపిల్ల వాడు పుట్టడం, మందేదో పెడితే ' పిల్లలు పుట్ట కుండా పోవడం' అనేవి శాస్త్రీ యత లేని మూఢ నమ్మకాలన్నారు. ప్రపంచం ఖగోళంలోకి కత్రిమ ఉపగ్రహాలను పంపిస్తూ విశ్వంలో పరిశోధనలు చేస్తున్న ఈ అత్యాధునిక యుగంలో మూఢన మ్మకా లతో ప్రాణాలను తీయడం పశుత్వం ! హంతకులకు తక్షణమే కఠినశిక్ష విధించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు మూఢవిశ్వాసాల నుండి బయట పడి శాస్త్రీయ అభివద్ధి వైపు పయనించాలన్నారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు: మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని. టిడిపి మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బసవాయపాలెం రైతుల పొలాల్లో దెబ్బతిన్న వరి నారుమళ్లు పరిశీలించారు ఈ సందర్భంగా పోలం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా డిసెంబర్‌లో వస్తున్న తుపాను కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. డెల్టా ప్రాంతంలో వరి నాట్లు ఎకరానికి దాదాపు పది నుంచి పదిహేను వేలు పెట్టుబడి పెట్టి తుఫాను కారణంగా వరి పనికిరాకుండా పోయిందన్నారు. తుపాన్ కారణంగా నష్టపోయారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, ఎంపీటీసీ గరికిపాటి రాజేంద్ర, చెక్క మదన్మోహన్, నాశం ప్రసాద్, జొన్న శివ కుమార్, చెముకుల వెంకయ్య, కరకటి మల్లికార్జున, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'దగుమాటి'కి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

జలదంకి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ దగుమాటి శ్రీకాంత్ రెడ్డిని శనివారం జలదంకి మండలం జెడ్‌పిటిసి సభ్యురాలు మేదరమెట్ల శివ లీలమ్మ, తిప్పారెడ్డి ఇంది రమ్మ తో కలిసి పరామ ర్శించారు. శ్రీకాంత్ రెడ్డి తండ్రి రమణారెడ్డి అనా రోగ్యంతో బాధపడుతూ ఇటీ వల మరణించారు. ఈ విషయం తెలుసుకొన్న జెడ్ పిటిసి శివలీలమ్మ శ్రీకాంత్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటు ంబ సభ్యులను పరా మర్శి ంచారు.

అక్రమ చేపల వేటను అరికట్టాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలం సోమశిల జలాశయంలో ప్రమాదం అని తెలిసిన తెగించి వివిధ రూపాలలో అక్రమ చేపలవేట కొనసాగి స్తున్నారు. అం దులో భాగంగా అలివి వల లతో జలాశయం దిగువ భాగంలో అడవి చెట్ల నరికివేత జలాశయం ముందు భాగంలో నిషేధిత ప్రమాదకర ప్రాంతంలో చేపల కోసం వలల ఏర్పాటు చేస్తూ మాఫియా తమ ఆధిపత్యాన్ని కొన సాగిస్తూ ఉన్నా సంబంధిత అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరించడం శోచనీయమన్నారు. చేపల అక్రమ రవాణా మాఫియాదే పై చేయిగా నిలుస్తుందని నిజమైన మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఏదేమైనా అక్రమ చేపల వేటను నిలుపదల చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 70 / 2021
I.A.No. 297 / 2020
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Petitioners / Plaintiffs
Vs
1. Degapudi Vamsi Krishna
2. Patchipala Phani Kumar Reddy
3. Punati Srikanth Reddy
- Respondents / Respondents / Defendants
4. Punati Suman Reddy
5. Ponnamneni Dayakar Rao
6. Sri Sai Gokul Ananda Developers, Rep. by its Partner Cherukuru Khadar Valli,
7. Sub-Registrar, Bukkapatnam, Ananthapuram District.
- Proposed Parties R4 to R7 / Respondents
Notice
To,
R2. Patchipala Phani Kumar Reddy, S/o Srinivasula Reddy, resident of Door No.1-633A, Satyavathi Nagar, China Padugupadu Village, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు పై I.A.No. 297 /2020 అను పిటిషన్‌లో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీస్ గా (4నుండి 7 రెస్పాండెంట్లుగా) చేర్చ మని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే30-12-2022 దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపి న కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడలకేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 68 / 2021
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Plaintiffs
Vs
1. Degapudi Vamsi Krishna
2. Patchipala Phani Kumar Reddy
3. Punati Srikanth Reddy
- Respondents / Defendants
4. Punati Suman Reddy
5. Ponnamneni Dayakar Rao
6. Sri Sai Gokul Ananda Developers, Rep. by its Partner Cherukuru Khadar Valli,
7. Sub-Registrar, Bukkapatnam, Ananthapuram District.
- Proposed Parties R4 to R7 / Respondents
Notice
To,
R2. Patchipala Phani Kumar Reddy, S/o Srinivasula Reddy, resident of Door No.1-633A, Satyavathi Nagar, China Padugupadu Village, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు పై దావాలో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీస్‌గా(4నుండి 7 ప్రతివాదులుగా) చేర్చ మని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే30-12-2022దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపి న కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడలకేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 69 / 2021
I.A.No. 296 / 2020
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Petitioners / Plaintiffs
Vs
1. Degapudi Vamsi Krishna
2. Patchipala Phani Kumar Reddy
3. Punati Srikanth Reddy
- Respondents / Respondents / Defendants
4. Punati Suman Reddy
5. Ponnamneni Dayakar Rao
6. Sri Sai Gokul Ananda Developers, Rep. by its Partner Cherukuru Khadar Valli,
7. Sub-Registrar, Bukkapatnam, Ananthapuram District.
- Proposed Parties R4 to R7 / Respondents
Notice
To,
R2. Patchipala Phani Kumar Reddy, S/o Srinivasula Reddy, resident of Door No.1-633A, Satyavathi Nagar, China Padugupadu Village, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు పై I.A.No. 296 /2020 అను పిటిషన్‌లో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీస్ గా (4నుండి 7 రెస్పాండెంట్లుగా) చేర్చ మని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే30-12-2022 దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపి న కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడలకేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

In the Court of the Family Judge : Nellore
I.A.No. 855 / 2019
F.C.O.P.No. 400 / 2018
Nellore Venkata Ranga Reddy
- Petitioner / Petitioner
Vs
Nellore Prasuna
-Respondent / Respondent
Notice
To,
Nellore Prasuna, W/o Ranga Reddy, D/o Chittamuru Ramireddy, C/o Mukkana Krishnapanaidu, D.No. 23/10/555, Opp: Sravanthi School, Satyavathi Nagar, Nellore City, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనరు / పిటిషనరు తే13-07-2019 న ఈ కోర్టు వారు F.C.O.P.No. 400 / 2018 న ... పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే20-01-2023కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
యు. శ్రీనివాసుల రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the IV Addl. District Judge : Nellore
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni - Plaintiffs
Vs
1. Degapudi Vamsi Krishna
and 2 Others - Defendants
Notice
To,
D2. Patchipala Phani Kumar Reddy, S/o Srinivasula Reddy, resident of Door No.1-633A, Satyavathi Nagar, China Padugupadu Village, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరున వాదులు భాగ పంపక ... దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే30-12-2022కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
వాదుల తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 296 / 2020
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Plaintiffs
Vs
1. Degapudi Vamsi Krishna
and 2 Others - Respondents / Defendants
Notice
To,
R2. Patchipala Phani Kumar Reddy, S/o Srinivasula Reddy, resident of Door No.1-633A, Satyavathi Nagar, China Padugupadu Village, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు పిటిషన్ ... AD-INTERIM INJUNCTION ... పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే30-12-2022కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.

In the Court of the IV Addl. District Judge : Nellore
I.A.No. 297 / 2020
O.S.No. 29 / 2020
1. Degapudi Gnana Prasuna
2. Vaka Venkata Vinni
- Petitioners / Plaintiffs
Vs
1. Degapudi Vamsi Krishna
and 2 Others - Respondents / Defendants
Notice
To,
R2. Patchipala Phani Kumar Reddy, S/o Srinivasula Reddy, resident of Door No.1-633A, Satyavathi Nagar, China Padugupadu Village, Kovur Mandal, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనర్లు / వాదులు అడ్వకేట్ - రిసీవర్‌ని అపాయింట్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే30-12-2022దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎం. అజయ్ బాబు
చుండూరి శ్రీహరి నారాయణ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్, ఒంగోలు, నెల్లూరు.